# విద్యాప్రమాణాల వారీగా అభ్యసన సూచికలు

# అభ్యసన సూచికలు

## ఎన్.సి.ఎఫ్ - 2005

- తరగతి గదిలో కల్పించే అభ్యసన అనుభవాలు పిల్లల జ్ఞానాత్మక, మానసిక చలనాత్మక, భావావేశ రంగాలలో తీసుకొచ్చే మార్పులను మదింపుచేసి మెరుగుపరచడానికి తోడ్పడాలి. పాఠశాలలో వివిధ విషయాల రూపంలో అందించే అంశాలు విషయ పరిజ్ఞానాన్ని కల్గించడానికి సరిపోవు.

- పిల్లల భావి జీవితానికి అవసరమైన విశ్లేషాత్మక, సృజనాత్మక తార్కిక ఆలోచనాశక్తి, స్వీయ క్రమశిక్షణ, సామాజికంగా సర్దుబాటు చేసుకోవడం సమస్యల పట్ల సున్నితంగా ప్రతిస్పందించడం, పరిష్కరించుకోవడం మొదలైన జీవన నైపుణ్యాలు, సామర్థ్యాలు పెంపొందించడం పాఠశాల బాధ్యత.

- విద్యాహక్కు చట్టం-2009 అధ్యాయం-5 సెక్షన్-29 ప్రకారం పిల్లల సమగ్రాభివృద్ధికి పాఠశాల కృషిచేయాలి. స్థాయికి / తరగతికి సాధించాల్సిన ప్రమాణాలను నిర్ధేశించుకొని కృత్యాలు, ప్రయోగాలు, పరిశీలనలు, ఆవిష్కరణలలో పాల్గొంటూ నేర్చుకోవడానికి దోహదపడే అభ్యసన ప్రక్రియలను కల్పించాలి.

# ఎ.పి.ఎస్.సి.ఎఫ్-2011

- ఇతరులపట్ల స్పందించే వైఖరులను కలిగిఉండే బాధ్యతాయుతమైన పౌరులుగా విద్యార్థులు రూపొందాలి. తమ పరిసరాలపట్ల పరిజ్ఞానం కలిగిఉండి, విమర్శనాత్మకంగా ఆలోచించగలగాలి. జాగ్రత్తగా విని నిర్భయంగా మాట్లాడ గలగాలి. విన్నదాన్ని, చదివినదాన్ని అవగాహన చేసుకోవాలి. ప్రశ్నించే మనస్తత్వం కలిగి ఉండాలి.

- పిల్లలు స్వేచ్ఛగా అభిప్రాయాలను వ్యక్తీకరించగలిగి సందేహ నివృత్తి చేసుకునేందుకు వీలుగా స్నేహపూరిత అభ్యసన వాతావరణంలో బోధనాభ్యసన ప్రక్రియలు నిర్వహించాలి.

# అభ్యసన సూచికలు - దశలు

- మొదటి దశ: 1, 2, 3 తరగతులు
- రెండో దశ: 4, 5 తరగతులు
- మూడో దశ: 6, 7, 8 తరగతులు
- నాలుగో దశ: 9, 10 తరగతులు

# తెలుగు

## మొదటిదశ : 1, 2, 3 తరగతులు

1. వినడం, అర్థంచేసుకోవడం, ప్రతిస్పందించడం / మాట్లాడడం

- ఇతరులు చెప్పేది వినడంపట్ల ఆసక్తిని కలిగి ఉంటారు.
- విన్నదానిని అర్థంచేసుకుని ప్రతిస్పందించడం అనగా అడిగిన ప్రశ్నలకు జవాబులు చెప్పడం, ఏకాగ్రతతో విని భావాన్ని చెప్తారు.
- పరిచిత, అపరిచిత గేయాలు, కథలు, సంఘటనలు శ్రద్ధగావిని అర్థంచేసుకొని సొంత మాటల్లో / మాతృభాష/ ఇంటిభాషలో మాట్లాడతారు.

- సూచనలు విని అర్థంచేసుకోవడం, పాటించడం, ఉదా: తరగతి గదిలో ఇచ్చే సూచనలు, కృత్యాల నిర్వహణ సందర్భాల్లో ఇచ్చే సూచనలు, ఆటలు ఆడే సందర్భాల్లో ఇచ్చే సూచనలు అర్థం చేసుకుంటారు.
- ఇతరులు మాట్లాడేటప్పుడు స్వరంలోని హెచ్చుతగ్గులు, స్వర భేదాలు గుర్తించి అందుకు అనుగుణంగా భావాన్ని గ్రహించడం (కోపం, ఆశ్చర్యం, సంతోషం, విచారం మొదలైనవి) ప్రతిస్పందిస్తారు.
- చిన్న చిన్న ప్రసంగాలు విని అర్థంచేసుకుంటారు.

## 2. ఆలోచించి మాట్లాడడం:

- పిల్లలు తమ అనుభవాలను, ఆలోచనలను ఆసక్తితో చెప్తారు.
- పిల్లలు తమకు తెలిసిన, చూసిన, విన్న వాటిని గురించి చెప్తారు. తాము విన్న కథలు, కవితలకు తమ అనుభవాలను జోడించి చెప్తారు..
- పాఠశాలలో, తరగతి గదుల్లో తమ అవసరాలకోసం పిల్లలు స్వేచ్ఛగా ప్రశ్నిస్తారు, మాట్లాడతారు.
- చిన్న చిన్న కథలు సొంతమాటల్లో చెప్తారు.

- గేయాలు, పాటలు, సంభాషణల సారాంశాన్ని సొంతమాటల్లో చెప్తారు.
- వర్ణమాలలోని హ్రస్వాలు, దీర్ఘాలు, అల్పప్రాణాలు, మహాప్రాణాక్షరాలను స్పష్టంగా పలుకుతారు. గుణింతాక్షరాలను, ద్విత్వ, సంయుక్తాక్షరాలను స్పష్టంగా పలుకుతారు.
- మాట్లాడేటప్పుడు స్పష్టమైన ఉచ్ఛారణతో, తగినంత ఊనికతో మాట్లాడతారు.
- వివిధ సన్నివేశాలలో సందర్భోచితంగా సరైన భాషను ఉపయోగించి మాట్లాడతారు.

## 3. ధారాళంగా చదవడం, అర్థంచేసుకోవడం:

- ఒక్కొక్క అక్షరాన్ని విడివిడిగా గుణిస్తూ చదవకుండా అర్థంచేసుకొంటూ చదువుతారు.
- చిత్రాలు, ముద్రితాంశాలను ఊహిస్తూ చదువుతారు.
- చదువుతున్న అంశంలో వాక్యాలను, పదాలను, అక్షరాలను స్పష్టంగా గుర్తిస్తూ, చదువుతారు.
- బాలగేయాలు, చిన్న చిన్న కథలు, సంభాషణలు, కార్టూన్ / చిత్రకథలు, గేయ కథలు చదువుతారు. అర్థంచేసుకుని సొంత మాటల్లో చెపుతారు. గేయాలను లయబద్ధంగా పాడుతారు.

- కవితలు, గేయాలలోని ప్రాసపదాలను, జంటపదాలను, ధ్వన్యనుకరణ పదాలను, కీలక పదాలను గుర్తించి వాటి భావాన్ని గ్రహిస్తారు.
- పాఠశాలలోని 1, 2 తరగతుల స్థాయికి చెందిన బాలసాహిత్యం ఉదా: వానచినుకులు, కథావాచకాలు వంటి పుస్తకాలను చదువుతారు. సొంతమాటల్లో చెప్తారు. (విద్యాసంవత్సరంలో పిల్లలు కనీసం 30 పుస్తకాలు చదవాలి.)
- నీతి పద్యాలు రాగయుక్తంగా పాడతారు, భావాన్ని గ్రహిస్తారు.

## 4. స్వీయరచన (సొంతమాటల్లో రాయడం):

- పిల్లలు రెండోతరగతి పూర్తయ్యేసరికి సరళపదాలు, గుణింత పదాలు, ఒత్తుల పదాలను తప్పుల్లేకుండా రాస్తారు. తమకు తెలిసిన పదాలను సొంతంగా రాస్తారు.

  ఉదా: జంతువులు, పక్షులు, వస్తువులు, పూలు, పండ్లు, కూరగాయలు, కుటుంబసభ్యులు మొదలగు వాటిపేర్లను తప్పుల్లేకుండా రాస్తారు.

- తమకు తెలిసిన, విన్న, చదివిన, చూసిన వాటి గురించి సొంతమాటల్లో 2, 3 వాక్యాలు రాస్తారు.
- పిల్లలు తమకు తెలిసిన వాటిని వాక్యాల రూపంలో రాసేటప్పుడు అర్థవంతంగా పూర్తి వాక్యాల్లో రాస్తారు.
- అక్షరాలను, పదాలను అందంగా, పదాల మధ్య సరైన దూరంతో రాయాలి. దోషరహితంగా రాస్తారు.
- విరామ చిహ్నాలను పాటిస్తూ, క్రమపద్ధతిలో రాస్తారు.

## 5. పదజాలం:

- వర్ణమాల, గుణింతాలు, ఒత్తు అక్షరాలతో పదాలను నిర్మిస్తారు.
- గళ్ళ నుడికట్టు, అంత్యాక్షరి వంటి భాషాక్రీడల్లో పాల్గొని పదాలను నియమానుసారంగా చెపుతారు, రాస్తారు.
- ప్రాసపదాలు, జంటపదాలు, ధ్వన్యనుకరణ పదాలు, తెలిసిన పదాలతో వాక్యాలు చెప్తారు, రాస్తారు.
- వివిధ సందర్భాలకు చెందిన పదజాలాన్ని

## 6. సృజనాత్మక వ్యక్తీకరణ:

- పిల్లలు తమ భావాలను బొమ్మలు గీయడం ద్వారా వ్యక్తపరుస్తారు.
- మౌఖిక, లిఖిత, ప్రదర్శనా రూపాలలో వ్యక్తపరుస్తారు.
- గేయాలను పొడిగించడం, రాగయుక్తంగా పాడడం, అభినయిస్తారు.
- కథలను పొడిగించడం, ముగింపులివ్వడం, శీర్షికలను సూచిస్తారు.

# గణితం

## మొదటిదశ : 1, 2, 3 తరగతులు

### ఆకారాలు, ఆకృతులు

- తెలిసిన (సరళ) వస్తువులను పలువైపుల నుండి పరిశీలించినపుడు (పై నుండి, ముందు నుండి, ప్రక్కనుండి) కనిపించే వస్తు దృశ్యం ఊహించిగియుట
  వానిలోని తలాలను గుర్తించుట.
- దీర్ఘ ఘన జాలంలో దాగియున్న ఆకారాన్ని పరిశీలించుట.

- వివిధ ఆకారాలను ఉపయోగించి ఆకారాలను తయారుచేయుట.
- కాగితాలను కత్తిరించి, మలచడం ద్వారా వివిద రకాల ఆకారాలను తయారుచేయుట. వాటిలో దాగియున్న ఆకారాలను అర్థం చేసుకొనుట.
- ద్విమితీయ ఆకారాలను (చతురస్రం, దీర్ఘ చతురస్రం, త్రిభుజం, వృత్తం) గుర్తించుట.
- సరళరేఖలను, వక్రరేఖలను ఉపయోగించి వివిధ ఆకారాలు తయారుచేయుట.

- ఇచ్చిన ఆకారంలో రాతి పలకలను నేలపై పరచుట. (Tessalation)
- ఖాళీ లేకుండా రాతి పలకలను నేలపై పరిచగలిగే, పరచలేని ఆకారాల బేధాన్ని గుర్తించుట.
- వివిధ రకాల వస్తువులను ఉపయోగించి వాటి అంచులవెంబడి గీయడం ద్వారా వివిధ ఆకారాలైన వృత్తము, దీర్ఘచతురస్రం, చతురస్రాలను గీయుట.

# సంఖ్యలు

1-3 అంకెల సంఖ్యలను చదవడం మరియు రాయడం.

1-3 అంకెల సంఖ్యలలో అంకెల స్థానవిలువలను అర్థం చేసుకొనుట (అవగాహన చేసుకొనుట).

- సంఖ్యలను విస్తరణ రూపంలో రాయడం.
- వివిధ పద్ధతులలో వస్తువులను లెక్కించడం (ఏసంఖ్యనైనా మొదలుకొని).
- సంఖ్యలను పోల్చుట.

- ఇచ్చిన అంకెలను ఉపయోగించి గరిష్ట మరియు కనిష్ట సంఖ్యలను తయారుచేయుట.
- సమూహాలు చేయకుండా మరియు సమూహాలుగా చేసి సంఖ్యలను నిలువు పద్ధతిలో కూడుట మరియు తీసివేయుట.
- సంకలన మరియు వ్యవకలన ప్రక్రియలో స్థాన విలువలను వినియోగించుట.
- సమాంతర సంకలన, వ్యవకలనాలు చేయుట.

- చిత్రాలు మరియ కథలలోని సందర్భాలలో సంకలన, వ్యవకలన సమస్యలను సాధించుట.(రాతలెక్కలు)
- సంకలన మరియు వ్యవకలన ప్రక్రియల కొరకు నూతన సమస్యలను తయారుచేయుట.
- ఇచ్చిన రెండు సంఖ్యల మొత్తము మరియు బేధాలను అంచనావేయుట.
- ఒక అంకె సంఖ్యలు మరియు రెండు అంకెల సంఖ్యలను మొత్తం మరియు బేధాలను మౌఖికంగా తెలుపుట.
- మౌఖికంగా రెండు అంకెల సంఖ్యలకు రెండు రెట్లు చెప్పుట (ఫలితం 2 అంకెల సంఖ్యలను మించకుండా)

# గుణకారం

- గుణకార ప్రక్రియ యొక్క అర్థాన్ని వివరించుట (పునరావృత సంకలనం).
- గుణకార గుర్తును గుర్తించుట మరియు వినియోగించుట.
- 2, 3, 4, 5 మరియు 10 యొక్క గుణకార పట్టికలను తయారుచేయుట.
- వివిధ సందర్భాలలో గుణకార ప్రక్రియను వినియోగించుట.

- 6, 7, 8, 9 గుణకార పట్టికలను తయారుచేయుట.
- రెండంకెల సంఖ్యలను, ఒక అంకె సంఖ్యతో గుణించుట.

  1) ప్రామాణిక పద్ధతి ద్వారా

  2) లాటిస్ (దొంతరల) పద్ధతి ద్వారా

## భాగహారం

- సమాన సమూహాలుగా చేయడం మరియు పంచుకోవడం ద్వారా "భాగహారం" ప్రక్రియ అర్థాన్ని వివరించుట. (వస్తురూప అన్వయం)
- గుణకారం మరియు భాగహారంల మధ్య సంబంధాన్ని ఏర్పరుచుట.
- భాగహారం చేయుట (రెండంకెల సంఖ్యను, ఒక అంకె సంఖ్యతో)

  1) పునరావృత వ్యవకలనం ద్వారా

  2) సమూహాల ద్వారా

# కొలతలు (పొడవు, బరువు, పరిమాణం)

## పొడవు

- ప్రామాణిక కొలత అవసరాన్ని గ్రహించుట.
- "సెం.మీ." ప్రామాణిక కొలతలను ఉపయోగించి పొడవులను కొలచుట.
- ఇచ్చిన వస్తువు పొడవును అంచనా వేయుట మరియు కొలిచి సరిచూచుకొనుట.
- స్కేలును ఉపయోగించుట.

## బరువు

- 1 కేజి, అరకేజి, పావుకేజి తూనికరాయిని ఉపయోగించి వస్తువుల బరువులను తూయుట.
- బరువుల యొక్క “నిత్యత్వధర్మాన్ని” గ్రహించుట. (వేరువేరు ఆకారాలలో ఉండి ఒకే బరువు ఉండే వస్తువుల బొమ్మలు మట్టితో తయారు చేయుట.)

## పాత్ర పరిమాణం

- పాత్రల పరిమాణాలను లీటర్లలో, అరలీటర్లలో కొలవ గలుగుట మరియు పోల్చుట.
- పరిమాణాల పరంగా వేరువేరుగా వున్న పాత్రలలోని ద్రవాల ఘనపరిమాణాలు సమానంగా ఉన్నప్పుడు వాటి స్థాయి వేరువేరుగా ఉంటుందని గుర్తించుట. పరిమాణాల యొక్క నిత్యత్వధర్మాన్ని గ్రహించుట.

## కాలం

- గడియారాన్ని చూచి గంటల్లో, నిమిషాల్లో సమయాన్ని గుర్తించుట, చెప్పడం.
- క్యాలెండర్‌ను చూచి అందులో ప్రత్యేకమైన రోజును, తేదీలను గుర్తించుట.
- ఒక రోజులో జరిగే ఘటనలను కాలక్రమంగా వివరించుట.

# నిత్య జీవితంలో గణితం (ద్రవ్యం, పొడవు, బరువు, పరిమాణం మరియు సమయం)

- ద్రవ్యం వివరాలను సమూహాలుచేసి, సమూహాలు చేయకుండా కూడుట మరియు తీసివేయుట.
- దుకాణాలలో ధరల పట్టికలను ఉపయోగించి బిల్లులను తయారుచేయుట (రూ.999 వరకు).
- ద్రవ్యం, పొడవు, బరువు, పరిమాణం మరియు సమయంలకు సంబంధించిన నిత్య జీవిత సమస్యలను సాధించుట.

# దత్తాంశ నిర్వహణ

- గణన చిహ్నాలను ఉపయోగించి దత్తాంశాన్ని నమోదు చేయుట.
- దత్తాంశాన్ని సేకరించి, దానిని తగిన స్కేలు మరియు యూనిట్‌లను ఉపయోగించి పటచిత్రముల ద్వారా చూపుట.
- ఉపాధ్యాయుడితో చర్చించి ఇచ్చిన దత్తాంశాన్ని చదివి ఫలితాలను చెప్పుట.

## అమరికలు

- సాధారణ సౌష్ఠవ ఆకారాలను గుర్తించుట మరియు అమరికలను గుర్తించుట.
- సరళరేఖలు మరియు ఇతర జ్యామితీయ ఆకారాల ద్వారా అమరికలను, రూపాలను తయారుచేయుట.

- ఒక సంఖ్యను వివిధ రకాలుగా (2 భాగాలుగా మాత్రమే) విభజించుట.
- చుట్టుప్రక్కలలోని వస్తువులలో అమరికలను గుర్తించుట.
- 2, 5 మరియు 10 గుణకార పట్టికలలోని అమరికలను గుర్తించుట.

# పరిసరాల విజ్ఞానం

## తరగతులు 1, 2, 3

విషయావగాహన

- వస్తువులు, విషయాల గురించి మాట్లాడడం
- ఉదాహరణలివ్వడం
- రెండు అంశాల ఆధారంగా వర్గీకరించడం (ఉదా: రంగు, ఆకారం)

ప్రశ్నించడం, పరికల్పనలు చేయడం.

- ప్రత్యక్ష అనుభవాల ఆధారంగా ప్రశ్నించడం
- కారణాల ఆధారంగా ప్రశ్నించడం

## ప్రయోగాలు, క్షేత్రపరిశోధనలు

- విడదీసి ఉంచిన వస్తువు యొక్క భాగాలను సరైన విధంగా కలపగల్గుతాయి.
- వస్తువులను వాటి లక్షణాలను అనుసరించి వేరుచేయగలుతారు.
- ఒక చోటవున్న వస్తువులను వాటి లక్షణాలు అనుసరించి విభజించగలగడం.
- చిన్న చిన్న ప్రయోగాలు చేయగల్గడం (ఉదా: మునిగేవి, తేలేవి, గుర్తించుట తేలికైనవి, బరువైనవి వేరుచేయడం.
- పరిసరాలను పరిశీలించి వివరించగలుగుట.

## సమాచార నైపుణ్యాలు - ప్రాజెక్టు పనులు

- సేకరించిన వస్తువులను ప్రదర్శించడం, వాటి గురించి మాట్లాడడం
- సేకరించిన వాటిని స్క్రాప్ పుస్తకాల రూపంలో ప్రదర్శించడం
- సమాచారాన్ని సేకరించడం, పట్టికలలో రాయడం

## బొమ్మలు గీయడం, నమూనాలు చేయడం ద్వారా భావప్రసారం

- చూసిన చిన్న చిన్న బొమ్మలు గీయడం
- చూసిన వస్తువులు / జీవులను మట్టితో తయారుచేయడం. ఉదా: ఆవు, ఎద్దు
- బొమ్మలకు రంగులు వేయడం.

## ప్రశంస, విలువలు, జీవవైవిధ్యం, నిజ జీవిత వినియోగం

- ఆనందకర సన్నివేశాలను అనుభవించడం
- పెంపుడు జంతువుల పట్ల ప్రేమ, దయ కలిగి ఉండడం
- చెట్లను పెంచడం, పాఠశాల తోట, పూలతోటను పెంచడం

# English

## Listening and Speaking

- Listen to simple instructions, directions , interactions and responds accordingly.
- Listen to a variety of discourses and responds accordingly in the classroom situations.

- Recites rhymes/ songs and poems
- Tells stories, narrates experience and produces a variety of level-specific oral discourses
- Role-plays, enact drama /skit.

## Reading Comprehension

- Reads level specific pictures, cartoons, graphs, tables, etc. and decodes the ideas.
- Reads a variety of discourses with comprehension (Stories, Narratives, Rhymes).
- Reads and develops one's own perceptions.

## Conventions of Writing

- Proper usage of Capital letters.

  punctuation marks (full stop, Comma, Question Mark, Space between words and sentences, Spelling)

- Write specific discourse (extension of story, rhyme, conversation….)

## Grammatical Awareness

- Structure of simple sentences (syntax- orderly arrangement of words)
- Prefixes, Suffixes, Tense forms, reflexives and reciprocals (my self, each other)
- Verbal nouns. (fly-flying, fish – fishing)

# ఆరోగ్య వ్యాయామ విద్య

## తరగతులు 1, 2, 3

- ఆటలలో పాల్గొనడం, క్రీడాస్ఫూర్తి
- యోగా, మెడిటేషన్, స్కౌట్స్, గైడ్స్, ఎన్.సి.సి.
- వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రత - ఆరోగ్య అలవాట్లు
- భద్రత - ప్రథమ చికిత్స
- ఆరోగ్యం, పోషకాహారం, మంచి ఆరోగ్య అలవాట్లు

# కళలు సాంస్కృతిక విద్య

## తరగతులు 1, 2, 3

- బొమ్మలు గీయడం, నమూనాలు చేయడం
- రంగులు వేయడం, అలంకరణలు చేయడం
- ఒరిగామి, టాన్‌గ్రామి, కుట్లు, అల్లికలు
- నాటికలు, ఏకాంకికలలో అభినయించడం, కొరియోగ్రఫీ
- పాటలు పాడడం, వాద్య పరికరాల వినియోగం
- నృత్యం, స్థానిక కళారూపాలు ప్రదర్శించడం

# పని కంప్యూటర్ విద్య

## తరగతులు 1, 2, 3

- పనిముట్ల వినియోగం, వస్తువుల తయారీ
- కార్యక్రమాల్లో పాల్గొనడం, బాధ్యతలు నిర్వర్తించడం, అంతర్ కర్రికులం కార్యక్రమాలు
- కంప్యూటర్ ఆధారంగా నేర్చుకోవడం
- కంప్యూటర్‌ను వినియోగించడం
- సామాజిక కార్యక్రమాలు - శ్రమదానం

# విలువల విద్య జీవన నైపుణ్యాలు

## తరగతులు 1, 2, 3

- మంచి చెడు విచక్షణా జ్ఞానం, సత్ప్రవర్తన
- రాజ్యాంగ విలువలు పాటించడం
- సహనం, దయ, తదానుభూతి, వ్యక్తిగత విలువలు
- జీవన నైపుణ్యాలు - భావ ప్రసార, సామాజిక, ఉద్వేగ నైపుణ్యాలు, ఆలోచనా నైపుణ్యాలు
- ఉపాధ్యాయులు, సహాధ్యాయులు, సమాజం, పాఠశాల, ప్రభుత్వ ఆస్తుల పట్ల సరైన వైఖరులు కలిగి ఉండడం

# ధన్యవాదములు